ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 15.03.2025 సమయం:19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. అసోంలో శాంతియుత పరిస్థితులు నెలకొన్నాయని , అభివృద్ధి కార్యకలాపాలు పుంజుకున్నాయని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అన్నారు.

2. తమిళనాడు లోని శ్రీ పెరంబదూర్ , మనలూరుల్లో 1 ,112 కోట్ల రూపాయలతో రెండు ఎలక్ట్రానిక్ పరిశ్రమలను నెలకొల్పనున్నట్లు కేంద్ర కమ్యూనికేషన్స్ , రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు.

3. తెలంగాణలో భద్రాద్రీ కొత్తగూడెం జిల్లాలో 64 మంది మావోయిస్ట్ లు పోలీసుల సమక్షంలో లొంగిపోయారు.

4. టెన్నిస్ లో థాయిలాండ్ లో ఈ మద్యాహ్నం జరిగిన W35 Nonthaburi మహిళల డబుల్స్ ఫైనల్స్ లో మన దేశానికి చెందిన వైదేహి చౌదరి , రష్మిక భమిడిపాటి విజయం సాధించారు.

**REV. AMIT SHAH- ASSAM –MIZORAM**

అసోంలోని డెరిగాంలో అత్యాధునికంగా తీర్చిదిద్దిన లచిత్ బర్ఫుకన్ పోలీస్ అకాడమీని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈరోజు ప్రారంభించారు. పోలీస్ అకాడమీ గృహ నిర్మాణ పథకాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అసోం శీఘ్రగతిన అభివృద్ధి చెందుతున్నదని, ప్రధానమంత్రి నరేంద్రమోడీ నేతృత్వంలో రాష్ట్రంలో శాంతియుత పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. ప్రధాని కృషి వల్ల దాదాపు అన్ని తీవ్రవాద సంస్థలకు చెందిన వారు శాంతి చర్చలకు వచ్చారని , ఎంతోమంది లొంగిపోయారని హోం మంత్రి వివరించారు. ఈనాడు హింస ఏమాత్రం లేదని ఫలితంగా వ్యాపారం పుంజుకుందని , యువతకు ఉద్యోగ అవకాశాలు

లభిస్తున్నాయని వివరించారు. కేంద్రం రాష్ట్రానికి మూడు లక్షల కోట్ల రూపాయల మేర ప్రాజెక్టులు మంజూరు చేసిందని , మౌలిక సదుపాయాల రంగం ఊపందుకుంటుందని అమిత్ షా వివరించారు.

**సౌండ్ బైట్ ... అమిత్ షా**

అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ ఈ సందర్భంగా మాట్లాడుతూ... మొగలులను ప్రతిఘటించిన వీరుడు బర్ఫూకన్ కు అద్భుత నివాళిగా అసోం పోలీస్ చరిత్రలో హోం మంత్రి పర్యటన చెప్పుకో దగిందని అన్నారు.

**NSD**

**EVE. ASHWINI VAISHNAW TAMIL NADU VISIT**

తమిళనాడులోని శ్రీ పెరంబుదూర్ మనలూరులలో 1112 కోట్ల రూపాయలతో రెండు ఎలక్ట్రానిక్ పరిశ్రమలు నెలకొల్పనున్నట్లు కేంద్ర టెలి కమ్యూనికేషన్ , రైల్వేలు, సమాచార సాంకేతిక పరిజ్ఞాన శాఖల మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. శ్రీపెరంబుదూరులో ఈరోజు ఆయన జెట్వర్క్ ఎలక్ట్రానిక్స్ కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం ప్రసంగిస్తూ దేశవ్యాప్తంగా అమృత్ పథకం కింద 77 రైల్వేస్టేషన్లను ఆధునికరిస్తున్నట్లు తెలిపారు. 715 రైల్వే ఓవర్ బ్రిడ్జిలు నిర్మిస్తున్నామని, తమిళనాడులో కు ఎనిమిది వందే భారత్ రైళ్లు మంజూరు చేస్తామని వివరించారు. ప్రభుత్వం అన్ని భారతీయ భాషలను గౌరవిస్తుందని , భాషలను అభివృద్ధి పరిచి , పరిరక్షించాలని అన్నారు. తమిళనాడు రాష్ట్రం ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద ఎలక్ట్రానిక్ ఎగుమతుల రాష్ట్రమని అశ్విని వైష్ణవ్ తెలిపారు.

**NSD**

**RBI DIGITAL TRANSFORMATION AWARD**

భారతీయ రిజర్వ్ బ్యాంకుకు లండన్ లోని సెంట్రల్ బ్యాంకింగ్ డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ అవార్డును బహుకరిస్తుంది. ఆర్బిఐ బృందం ప్రవాహ , సారథి వంటి డిజిటల్ ప్రక్రియలను అందుబాటులోకి తేవడం ద్వారా చేసిన వినూత్న కృషికి ఈ పురస్కారం లభించింది. బ్యాంకు

అంతర్గత, వెలుపలి ప్రక్రియను కాగిత రహితంగా తీర్చిదిద్దిన విధానాన్ని పురస్కార ఎంపిక సంఘం వివరించింది.

**NSD**

## PADMA AWARDS

వచ్చే ఏడాది గణతంత్ర దినోత్సవ సందర్భంలో ప్రకటించే పద్మ పురస్కారాల కు నామినేషన్లు స్వీకరించే ప్రక్రియ ఈరోజు ప్రారంభమైంది. జూలై 31 వరకు పద్మ పురస్కారాల కోసం నామినేషన్లు పంపవచ్చు. రాష్ట్రీయ పురస్కార్ పోర్టల్ లో ఆన్లైన్ ద్వారా ఈ పురస్కారాలకు సిఫారసులు చేయవలసి ఉంటుంది. దేశ అత్యున్నత పౌర పురస్కారాల్లో పద్మ విభూషణ్ , పద్మభూషణ్, పద్మశ్రీ ఉన్నాయి. కళలు , సాహిత్యం,విద్య, క్రీడలు, వైద్యం, సామాజిక సేవ, వైజ్ఞానిక రంగం, ఇంజనీరింగ్ ప్రజా వ్యవహారాలు , వర్తక వాణిజ్యాలు, పరిశ్రమలు మొదలైన రంగాల్లో అసాధారణ విజయాలు సాధించిన వారికి ఈ పురస్కారాలు బహుకరిస్తారు.

**NSD**

## UK RUSSIA

యుద్ధ విరమణ విషయంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పై వత్తిడి పెంచాలని యూకే ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ ప్రపంచ నాయకులను కోరారు. నిన్న దృశ్యమాధ్యమం ద్వారా జరిగిన సమావేశంలో ఆయన ప్రారంభోపన్యాసం చేస్తూ రష్యా అధ్యక్షుడు పుతిన్ ఇప్పుడో అప్పుడో చర్చలకు రావాల్సిందేనని తెలిపారు. ఉక్రేయిన్ కు సైనిక పరంగా , ఆర్థికంగా సహాయం అందించవలసిందని కోరే దిశగా యూకే ప్రధానమంత్రి వ్యాఖ్యలు ఉన్నాయి.

**NSD**

**////BREAK////**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని తాజావార్తల కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం ఎక్స్ హ్యాండిల్ @ Air news _hyd ను ఫాలో అవ్వండి. AIR NEWS HYDERABAD యూట్యూబ్ ఛానల్ ను సబ్స్క్రైబ్ చేయండి.

**MANDAVIYA FIT INDIA CARNIVAL:**

ఫిట్ ఇండియా కార్నివాల్ ను కేంద్ర  యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ రేపు కొత్త ఢిల్లీలోని JLN స్టేడియంలో ప్రారంభిస్తారు.  మూడు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడం , అందుకు తగిన జీవన శైలిని అనుసరించడం , స్థూలకాయ రహిత ప్రక్రియను పాటించడం వంటి అంశాలపై కార్యక్రమాలుంటాయి. ఆరోగ్యానికి దోహదం చేసే స్కిప్పింగ్ , సైక్లింగ్, క్రికెట్ బౌలింగ్ వంటి కార్యకలాపాలను ప్రోత్సహించే విధంగా ఈ అంశాలు ఉంటాయి. యువజన వ్యవహారాలు , క్రీడల శాఖ సహాయమంత్రి రక్షా కాడ్సే , బాలీవుడ్ నటుడు ఆయుష్మాన్ ఖురానా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. ఈనెల 20 నుంచి దేశ రాజధానిలో జరిగే ఖేలో ఇండియా పారా గేమ్స్ లోగోను , ప్రార్థనా గీతాన్ని కూడా ఈ సందర్భంగా ఆవిష్కరిస్తారు.

**NSD**

**KISHAN REDDY:**

తెలంగాణలో రైల్వేల సమగ్ర అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని కేంద్ర బొగ్గు , గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. హైదరాబాద్ లోని బేగంపేట్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు దాదాపు పూర్తి కావచ్చాయనీ, త్వరలో ప్రారంభిస్తామని చెప్పారు. ఈ ఉదయం బేగంపేట్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులను పరిశీలించారు . రోజు దాదాపు 18 వేల మంది ప్రయాణీకులు రాకపోకలు సాగించే ఈ స్టేషన్లో తొలి దశలో 26 కోట్ల రూపాయలతో చేపట్టిన పనులు దాదాపు 90 శాతం పూర్తయ్యాయనీ, మరో 12 కోట్ల రూపాయిలతో మరో ప్రవేశ ద్వారాన్ని ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు.

MSL

**BJP KARNATAKA RESERVATIONS:**

మైనారిటీలకు చెందిన వారికి ప్రభుత్వ కాంట్రాక్టుల్లో 4 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కర్ణాటక ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం రాజ్యాంగ వ్యతిరేకమని బిజెపి విమర్శించింది. పార్టీ సీనియర్ నాయకుడు రవిశంకర్ ప్రసాద్ కొత్త ఢిల్లీలోని బిజెపి ప్రధాన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ... మత పరమైన రిజర్వేషన్లకు రాజ్యాంగం అనుమతించదని తెలిపారు. సామాజిక, విద్యాపరంగా వెనుకబాటు తనానికి రిజర్వేషన్ తప్పక కల్పించాలని రవిశంకర్ ప్రసాద్ అన్నారు. రిజర్వేషన్లకు ఇటువంటి ప్రమాణాలు కల్పించడం కాంగ్రెస్ బుజ్జగింపు ఓటుబ్యాంకు రాజకీయాలు నిదర్శనమని, దేశానికి ప్రమాదకరమని అన్నారు.

**సౌండ్ బైట్ .... రవిశంకర్ ప్రసాద్**

**NSD**

**SURRENDER:**

తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిషిద్ధ సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన 64 మంది సభ్యులు స్వచ్ఛందంగా మల్టీజోన్ ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ సమక్షంలో లొంగిపోయారు. దీంతో గత రెండు నెలల్లో లొంగిపోయిన మావోయిస్టుల సంఖ్య 122 కి పెరిగింది. ఈరోజు లొంగిపోయిన వారిలో 48 మంది పురుషులు 16 మంది మహిళలు ఉన్నారని ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి చెప్పారు.

PTC, BHADRADRI

**TENNIS**

టెన్నిస్ లో థాయిలాండ్ లో ఈ మధ్యాహ్నం జరిగిన W35 Nonthaburi మహిళల డబుల్స్ ఫైనల్స్‌లో మన దేశానికి చెందిన వైదేహి చౌదరి , రష్మిక భమిడిపాటి విజయం సాధించారు. సెకండ్ సీడెడ్ క్రీడాకారిణులు థాయిలాండ్ కు చెందిన Punnin Kovapitukted, జపాన్ కు చెందిన యుకీ నైటో లపై థర్డ్ సీడెడ్ భారతీయ క్రీడాకారిణుల జంట 6-4 , 6-3 వరుస సెట్లలో విజయం సాధించింది.

NSD

**REV. AMIT SHAH- ASSAM -MIZORAM**

Union Home Minister Amit Shah today inaugurated the revamped state-of-the-art Lachit Barphukan Police Academy and laid foundation stone for police academy housing projects at Dergaon. Speaking on the occassion, the Union Minister said that Assam is developing at a fast pace and peace has returned to the State under the leadership of Prime Minister Narendra Modi.

Mr. Shah said that due to efforts of Prime Minister Modi, almost all the militant groups of the State approached for peace talks and many havesurrendered. There is no violence in the state and as a result business sector is blooming which in turn is providing job opportunities for the youths. He also informed that the Centre will provide 3 lakh crore rupees projets for the state and it will boost the infrastructure sector.

While speaking on the occasion, Assam Chief Minister Himanta Biswa Sarma said, today is the red letter day for Assam Police and a befitting tribute for the legendary Ahom General Lachit Barphukan. The Chief Minister informed that the State Government is also planning for a police medical college at the same campus. Mr. Sarma further said that law and order situation is best in the state compared to the last decades and crime rate has decreased more than 50 percent. Union Minister of Ports, Shipping and Waterways, Sarbananda Sonowal said that this state-of-the-art Police Academy will produce best police forces in the country for tackling the new age crimes.

Minister of State for External Affairs, Pabitra Margherita and several other dignitaries were present on the occasion. After the programme at Dergaon, Mr. Shah will depart for Mizoram to attend a programme of Assam Rifles at Aizawl in the afternoon and will return to Guwahati in the evening.

Tomorrow, Mr. Shah will address the 57th Annual Conference of All Bodo Students Union at Dotma in Kokrajhar district and later in the day, will review the Implementation of New Criminal Laws in the North-Eastern States in Guwahati with the Chief Ministers of eight North Eastern states before returning to New Delhi in the evening.

**RBI DIGITAL TRANSFORMATION AWARD**

The Reserve Bank of India - RBI has been selected for the Digital Transformation Award 2025 by Central Banking at London in UK. The central bank was awarded for its digital initiatives named Pravaah and Sarthi, which were developed by its in-house developer team. The awards committee noted how these digital initiatives have reduced the use of paper-based submissions, thus transforming RBI's internal and external processes.

Sarthi, launched in January 2023, digitised RBI's internal workflows, enabling its employees to store and share documents securely, improving record management, and increasing the options for data analysis through reports and dashboards. Sarthi has helped the RBI boost operational efficiency by automating processes. It allows task and performance tracking, improved collaboration, and integration with other RBI systems. Where previously RBI's many departments relied on a fragmented mix of manual and digital processes, Sarthi creates a unified global repository for the central bank's information.

Launched in May 2024 as Pravaah, a digitised means was created for external users to submit regulatory applications to the RBI. Documents submitted and processed through the portal are plugged into the Sarthi database, where they can be handled digitally across RBI offices, with centralised cybersecurity systems and digital tracking. Pravaah has so far allowed more than 70 different regulatory applications to be digitised, supporting the work of nine RBI departments. Between its launch in May and the end of 2024, over 2,000 applications had been filed through the system, marking an 80 percent increase in monthly applications, partly due to the increased ease of use provided by the portal.

**<><><>ANKITA/MADHURI/MUMBAI/MAIL/1534 HRS**

**BJP KARNATAKA RESERVATION**

BJP has termed Karnataka government's decision to provide four percent reservation to certain minorities in government contracts as unconstitutional. Briefing media at party headquarters in New Delhi today, senior BJP leader Ravi Shankar Prasad asserted that religion based reservation is not permissible under the Indian Constitution. He added that reservation must be provided on the basis of social and educational backwardness. Mr Prasad also said that the new standards set by the Congress in appeasement and vote bank politics are harmful to the nation.

**[BYTE- RAVI SHANKAR (https://x.com/PTI_News/status/1900834595089826296)]**

**BHANU/DIPENDRA/1503**

**EVE. ASHWINI VAISHNAW TAMIL NADU VISIT**

Union Minister for Telecommunication, railways and information and technology Ashwini Vaishnaw has said that two electronic industries would be set up at Sriperumbudur and Manalur at a cost of 1112 Crore rupees. After inaugurating the Zetwork electronics Centre at Sriperumbudur today, he informed that 77 railway stations would be renovated under the Amrit Scheme. He said that 715 railway overbridges are being constructed and eight Vande Bharat trains are being operated at Tamilnadu. The Minister said that the Government has respect for all Indian languages which should be promoted and preserved. Appreciating the cooperation rendered by the State Government, he said that Tamilnadu ranked second in electronic export in the world. He also informed that the Country was witnessing phenomenal growth in technology. The Minister informed that Zetwork electronics Industry will be developed on 15 acres of land at a cost of 200 Crore rupees. He said that in eight months, eight thousand people who have completed tenth and 12 th standard will be provided employment. He said that the Company had informed that at least 80 percent of women would be given employment.

**<><><>JOY/CHENNAI/MAIL/1610 HRS**

**KGS EP I 15.3.25**

**PADMA AWARDS**

Nominations for the Padma Awards-2026 to be announced on the occasion of Republic Day next year have started today. The last date for

nominations for Padma Awards is 31st July. The nominations and recommendations for Padma Awards will only be received online on the Rashtriya Puraskar Portal. The Padma Awards - Padma Vibhushan, Padma Bhushan and Padma Shri, are amongst the highest civilian awards of the country. The Awards seek to recognize 'work of distinction' and is given for distinguished and exceptional achievements in all disciplines, such as Art, Literature and Education, Sports, Medicine, Social Work, Science and Engineering, Public Affairs, Civil Service, and Trade and Industry. All persons without distinction of race, occupation, position or sex are eligible for these Awards. Government servants including those working with PSUs, except Doctors and Scientists, are not eligible for Padma Awards.

**<><>Suparna/1631 hrs**

**KGS EP-II 15/03/25**

**UK RUSSIA**

UK Prime Minister Keir Starmer has told global leaders to "keep the pressure" on Russian President Vladimir Putin to back a ceasefire in Ukraine. In his opening remarks yesterday to a virtual gathering, Starmer claimed that Russian President Putin will sooner or later have to come to the table. The call is expected to delve into how countries can help Ukraine militarily and financially as well as gauging support for any future possible peacekeeping mission in the event Putin backs a cessation of hostilities.

Around 25 countries are expected to be involved in the call, including European partners, and Ukraine. Leaders from Australia, Canada and New Zealand, as well as officials from NATO and the European Union's executive, are also set to take part. The United States is not represented at the meeting. Saturday's meeting takes place in the wake of a US proposal for a 30-day ceasefire in Ukraine, which Ukrainian President Volodymyr Zelenskyy has backed. On Friday, The United States and its G7 allies backed Ukraine's territorial integrity and warned Russia of possible further sanctions in case of non-acceptance of the ceasefire.

**<<<>>> SANJIO/PTI/NET/1724**

**TENNIS**

In Tennis, India's Vaidehi Chaudhary and Rashmika Bhamidipaty have clinched the W35 Nonthaburi Women's Doubles title in Thailand this afternoon. The Indian duo defeated the second-seeded pair of Punnin Kovapitukted of Thailand and Yuki Naito of Japan in the final. The third-seeded Indian pair completely outperformed their opponents in straight

sets, winning 6-4, 6-3 in the summit clash.

**SURRENDER**:

In Bhadradri Kothagudem district, 64 members of the banned CPI Maoist party voluntarily surrendered before IGP Multi-Zone-I Chandrasekhar Reddy and District SP Rohit Raj. With this, the total number of Maoists who have surrendered in the last two months has gone up to 122. IGP Multi-Zone-I Chandrasekhar Reddy told the media that 48 men and 16 women were among those who surrendered today. The surrendered Maoists will be given Rs 25,000 each as immediate assistance, he said. The IGP assured support on behalf of the police department to rehabilitate them in future.

PTC-BKGM

**KISHAN REDDY**:

Telangana BJP President and Union Minister G.Kishan Reddy has reaffirmed the Centres commitments to the comprehensive development of Telangana Railways. Speaking after inspecting the modernisation works at Begumpet Railway station today, he announced that Begumpet Railway Station will soon be dedicated entirely to women with all staff members from security personnel to officers – being women. He also stated that free Wi-Fi facilities will be provided at all Railway Stations. Kishan Reddy mentioned that Prime Minister Narendra Modi has approved modernisation of several stations in Hyderabad including Begumpet, Cherlapally, Medchal, Yakutpura, Nampally, Kachiguda and Lalaguda. He urged the State Government to provide land for approach roads to these stations to facilitate better access. He stated that first phase of modernisation in Begumpet Railway Station costing 26 crore rupees is nearly complete and the second phase of development estimated at rupees twelve crores will begin immediately afterward. He announced that the Centre has approved the establishment of a research institute in Secunderabad to implement Kavach technology–an advanced train safety system.

MSL